## మీరు ఏమి చేయగలరు

1. **సంకేతాలు నేర్చుకోండి**. మా సూచిక కార్డులను ఆర్డర్ చేయండి, ఇవి 17 భాషల్లో కీలక సంకేతాలు గల మనీ పర్సు- సైజులో ఉండే అనుకూలమైన కార్డులు. ఈ కార్డులను మీ స్థానిక ప్రదేశంలో బాధితులతో సంప్రదించే అవకాశం ఉండే ప్రజలకు మీరు పంపిణీ చేయవచ్చు. ఇక్కడ మరింత తెలుసుకోండి: *www.dhs.gov/bluecampaign*.

2. **మానవ వ్యాపారం సలహాలను రిపోర్టు చేయండి.**

   **అనుమానాస్పద మానవ వ్యాపారం కార్యకలాపాన్ని రిపోర్టు చేయడానికి లేదా ఫెడరల్ చట్టం అమలు నుండి సహాయం పొందటానికి 1-866-347-2423 కు కాల్ చేయండి లేదా www.ice.gov/tips లో ఆన్‌లైన్ సలహా అందించండి.**

   ప్రపంచంలో ఎక్కడ నుండైనా వ్యక్తులు అనుమానాస్పద నేర కార్యకలాపాన్ని ఏడాదిలో ప్రతిరోజు, వారంలో 7 రోజులు, రోజులో 24 గంటలు హోమ్‌ల్యాండ్  సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్ (HSI) టిప్‌లైన్ కు రిపోర్టు చేయవచ్చు. ఈ టిప్‌లైన్ **802-872-6199** కు కాల్ చేయటం ద్వారా అంతర్జాతీయంగా అందుబాటులో ఉంది. మానవ వ్యాపారానికి సంబంధించిన వాటితో సహా, HSI చే అమలుచేయబడే 400 కన్నా ఎక్కువ చట్టాలకు సంబంధించి  ప్రజలు మరియు చట్టం అమలు చేసే సంస్థలు రెండిటి నుండి ఉన్నత శిక్షణ పొందిన నిపుణులు రిపోర్టులు స్వీకరిస్తారు.

   **నేషనల్ హ్యూమన్ ట్రాఫికింగ్ రిసోర్స్ సెంటర్ (NHTRC) కి 1-888-373-7888 కు కాల్ చేయండి, ఇందుకోసం:**

   - సహాయం పొందటానికి మరియు మీ ప్రదేశం లోని సర్వీసు సరఫరాదారుతో సంబంధం ఏర్పరచుకోవడానికి;
   - సంభావ్య మానవ వ్యాపార కార్యకలాపం పై సమాచారం అందించడానికి, లేదా
   - శిక్షణ, సాంకేతిక సహాయం, లేదా వనరులను అభ్యర్థించటం ద్వారా మరింత తెలుసుకోడానికి.

   దేశంలో ఎక్కడి నుండైనా, 24 గంటలు కాల్స్‌కు జవాబివ్వడానికి  అందుబాటులో ఉన్న జాతీయ ఉచిత-ఛార్జీ హాట్‌లైన్ NHTRC, మరియు ఇది ఒక ప్రభుత్వేతర సంస్థచే నడపబడుతున్నది.

3. **మీరు సొంతంగా అవగాహన పొందండి మరియు మీ సముదాయానికి అవగాహన కల్పించండి**. మానవ వ్యాపారం మరియు మీరు తెలుసుకోవలసిన ఇతర సూచికల గురించి మరింత తెలుసుకోవడానికి మా ఉచిత, ఇంటరాక్టివ్ ఆన్‌లైన్ శిక్షణ తీసుకోండి మరియు మీకు తెలిసిన ఇతరులకు శిక్షణ తీసుకోమని చెప్పండి. సందర్శించండి:  *www.dhs.gov/bluecampaign*.

4. **విషయాన్ని ప్రచారం చేయండి!** బ్లూ క్యాంపైన్ మేము అందించే అందుబాటులో ఉన్న అనేకకార్యక్రమాలు మరియు ఎలా అనేదాన్ని గురించి మీ కుటుంబానికి మరియు ఆసక్తిగల ఎవరికైనాచెప్పండి.అందుబాటులో ఉన్నాయి ఇక్కడ *www.dhs.gov/bluecampaign*.
5. **బ్లూ కాంపైన్ వెబ్‌సైట్‌ను సందర్శించండి**. మరింత శిక్షణ, ఔట్‌రీచ్ సామగ్రులు, బాధితులకు సహాయ సామాగ్రులు మరియు మానవ వ్యాపారాన్ని నిర్మూలించడానికి జరిగే పోరాటంలో చేరటం ఎలా అనేదాన్ని గురించి సమాచారం కోసం, సందర్శించండి: *www.dhs.gov/bluecampaign*. ఫేస్‌బుక్ లో మమ్మల్ని లైక్ చేయండి: *www.facebook.com/bluecampaign*. లేక మమ్మల్ని ఈ అడ్రసులో సంప్రదించండి: *BlueCampaign@hq.dhs.gov*.

బాధితుల గుర్తింపు
ఎన్‌జిఓ,
విశ్వాస ఆధారిత సమూహం



# మీరు ఏమి చేయగలరు?

*బాధితులను గుర్తించటం మరియు మానవ శరీర వ్యాపారపు అనుమానాస్పద కేసులను  రిపోర్టు చేయటం*



BLUE CAMPAIGN
One Voice. One Mission. End Human Trafficking.™

# మీరు ఏమి చేయగలరు?

## *బాధితులను గుర్తించటం మరియు మానవ వ్యాపారపు అనుమానాస్పద కేసులను రిపోర్టు చేయటం*

## బాధితులు మామూలుగా కనిపించవచ్చు

ఉపాధ్యాయులు, నర్సులు, సామాజికకార్యకర్తలు, విశ్వాస-ఆధారిత నాయకులు, మరియు ప్రభుత్వేతరసంస్థలు (NGOs) సముదాయాలలో సభ్యులు మరియు వీరికి మానవ వ్యాపార బాధితులు తారసపడే- మరియు గుర్తించే మరియు సహాయం చేసే అవకాశంఉంది. మానవ వ్యాపార సంకేతాలు మరియు సూచికల గురించి మీరు తెలుసుకోవాలి. బాధితులనుగుర్తించే మరియు ఈ వ్యాపారం చేసే వారిని చట్టానికి అప్పగించే దిశలో ఇది మొదటి అడుగు, ఇది మీ సముదాయమును సురక్షితంగా ఉంచడంలో సహాయపడుతుంది.

## మానవ వ్యాపారపు బాధితులు మన సముదాయాలలో ఉన్నారు

## వారు ఏ వయస్సు, జాతి, లింగం లేక యు.ఎస్. పౌరులతో సహా ఏ దేశానికి చెందినవారైనా కావచ్చు

వారికి చట్టబద్ధమైన వలస స్థితి ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు. బాధితులు న్యాయసమ్మతమైన మరియు న్యాయసమ్మతం కాని శ్రామిక రంగాలలో ఉండవచ్చు; కొందరు మంచి జీతం గల ఉద్యోగం యొక్క తప్పుడు వాగ్దానాలు లేదా ప్రేమ పేరుతో కూడా ప్రలోభపెట్టబడి ఉంటారు. వారు ప్రార్థనా స్థలాలు, పాఠశాలలు, ఇండ్లు, హోటళ్లు, రెస్టారెంట్‌లు, నిర్మాణ స్థలాలు, పొలాలు, బస్సు లేదా రైలు స్టేషన్లు, విమానాశ్రయాలు, సమీప పార్కులు, ట్రక్‌లు ఆగే ప్రదేశాలు మరియు హైవే విశ్రాంతి ప్రదేశాలు; లేదా మసాజ్ పార్లర్లు, బార్లు మరియు స్ట్రిప్ క్లబ్‌లలో కనిపించవచ్చు. అప్పుడప్పుడు, వారు ఇంట్లో పనిచేసే నౌకర్లు, పొలం లేదా కర్మాగారం లేదా ఇతర రకాల బలవంతపు చాకిరీకి లేదా వాణిజ్యపరమైన లైంగిక పనుల (వ్యభిచారం) లోకి బలవంతంగా లేదా నిర్బంధించి తీసుకురాబడతారు. ఫెడరల్ చట్టం ప్రకారం, వాణిజ్యపరమైన లైంగిక పనుల లోకి తేబడిన ప్రతి మైనరు మానవ వ్యాపారం యొక్క బాధితులే.

## మానవ వ్యాపారులు ఎలా పనిచేస్తారు

మానవ వ్యాపారం చేసేవారు, సామాజిక రక్షణ తక్కువ లేదా అసలు లేని వ్యక్తులను లక్ష్యం చేసుకుంటారు. వారు ఆర్థిక ఇబ్బంది, గృహ హింస, ప్రకృతి వైపరీత్యాలు లేదా రాజకీయ అస్థిరత్వంతో సహా వివిధ కారణాలతో హానికి గురయ్యే స్థితిలో ఉన్న వ్యక్తుల కోసం చూస్తారు. ప్రజలను ప్రలోభపెట్టడానికి మరియు బానిసలుగా మార్చడానికి, మానవ వ్యాపారం చేసేవారు కేవలం హింస లేదా హింసాత్మక బెదిరింపులు మాత్రమే కాకుండా మానసిక నిర్బంధము కలిగించటం లాంటి వివిధ వ్యూహాలు ఉపయోగిస్తారు. ఈ మానసిక బాధ ఎంత అధికంగా ఉంటుందంటే అనేకమంది తమను తాము బాధితులుగా గుర్తించక పోవచ్చు లేదా సహాయం కోరలేక పోవచ్చు, అదీ అధిక సార్వజనిక ప్రదేశాలలో కూడా.

మానవ వ్యాపారం చేసేవారు తరచూ, ఇలా వ్యవహరిస్తారు:

- హింసను ఉపయోగించటం లేదా వ్యక్తిని లేదా ఆ వ్యక్తి కుటుంబ సభ్యులను బెదిరించటం ద్వారా;
- ఆహారం, నీరు లేదా నిద్ర లాంటి వ్యక్తి ప్రాథమిక అవసరాలను దెబ్బతీయటం లేదా అందకుండా చేయటం ద్వారా;
- ప్రేమ లేదా సాహచర్యం గురించి తప్పుడు వాగ్దానాలు చేయటం ద్వారా;
- మంచి ఉద్యోగం లేదా గృహం గురించి తప్పుడు వాగ్దానాలు చేయటం ద్వారా;
- బాధితులను మతపరమైన సేవలకు హాజరవ్వకుండా ఆపటం ద్వారా;
- మిత్రులు లేదా కుటుంబంతో సంబంధాలను నిరోధించడం ద్వారా;
- కదలికల స్వేచ్ఛను పరిమితపరచటం ద్వారా;
- వ్యక్తి యొక్క గుర్తింపు దస్తావేజులను నియంత్రించటం ద్వారా;
- దేశం నుండి బహిష్కరించడం లేదా చట్టపరమైన చర్య తీసుకోవటం జరుగుతుందని బెదిరించటం ద్వారా; మరియు/లేదా
- ఆరోపించబడిన అప్పులు తీర్చడానికి వ్యక్తి జీతాన్ని జప్తు చేసుకోవటం ద్వారా.

## మానవ వ్యాపారం సంకేతాలు

బాధితులను గుర్తించటం మరియు సలహాలు అందించటం ద్వారా చట్టం అమలు అధికారులు బాధితులను రక్షించడంలో సహాయపడటానికి మీ వంతు పాత్ర నిర్వహిస్తున్నారు మరియు మీరు ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు. బాధితుల స్వేచ్ఛ మరియు హుందాతనాన్ని తిరిగి పునరుద్ధరించే వైద్యం మరియు మానసిక ఆరోగ్య సంరక్షణ, వసతి, ఉద్యోగ శిక్షణ మరియు న్యాయ సహాయం లాంటి సేవలకు మీరు వారిని జోడించగలరు. మీ భద్రతతోపాటు బాధితుల భద్రత

అతి ప్రధానమైనది. ఎప్పుడూ ఒక సందేహాస్పద మానవ వ్యాపారితో నేరుగా తలపడే ప్రయత్నం చేయకండి లేదా బాధితులను మీ సందేహాలతో అప్రమత్తం చేయకండి. సూచికలలో ఏదైనా ఒకటి ఉండటం లేదా లేకపోవడం అనేది మానవ వ్యాపారానికి తప్పనిసరి రుజువు కాదు. సందేహాస్పద మానవ వ్యాపారం కేసులను పరిశోధించటం చట్టం అమలు చేసేవారి పని.

- వ్యక్తి కుటుంబం, మిత్రులు, సామూహిక సంస్థలు, లేదా ప్రార్థనా గృహాల నుండి వేరుపడి ఉన్నట్లు కనిపిస్తున్నారా?
- పిల్లలు పాఠశాలకు హాజరవడం ఆగిపోయిందా?
- వ్యక్తి ప్రవర్తనలో ఆకస్మిక లేదా నాటకీయ మార్పు ఉందా?
- బాలలు వాణిజ్య లైంగిక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారా?
- వ్యక్తి స్థితిభ్రాంతి లేదా తికమకతో ఉన్నారా, లేదా మానసిక లేదా శారీరక హింసకు గురైన సంకేతాలు చూపుతున్నారా?
- ఆ వ్యక్తికి వివిధ దశలలో మానుతున్న కమిలిన గాయాలు ఉన్నాయా?
- ఆ వ్యక్తి భయం, జంకు లేదా అణకువతో ఉన్నారా?
- ఆ వ్యక్తి ఆహారం, నీరు, నిద్ర లేదా వైద్య సంరక్షణ నిరాకరించబడినట్లు కనిపిస్తున్నారా?
- ఆ వ్యక్తి తాను విభేదించే ఎవరి సాంగత్యంలోనైనా తరచు ఉంటున్నారా? లేదా పరిస్థితిని, ఉదా., వారు ఎక్కడికి వెళ్లాలి లేదా ఎవరితో మాట్లాడాలి, అనేవి తన నియంత్రణలో ఉంచుకున్నట్లు కనిపించే ఎవరితోనైనా ఉంటున్నారా?
- ఆ వ్యక్తి ఏమి మాట్లాడాలో తర్ఫీదు ఇవ్వబడినట్లు కనిపిస్తున్నారా?
- ఆ వ్యక్తి తగని పరిస్థితులలో నివసిస్తున్నారా?
- ఆ వ్యక్తి వద్ద వ్యక్తిగత సామాన్లు లేవా లేదా ఒక స్థిరమైన జీవనాధార పరిస్థితి లేనట్లు కనిపిస్తున్నారా?
- ఆ వ్యక్తికి కదలిక స్వేచ్ఛ ఉందా? ఆ వ్యక్తి తాను నివసించే ప్రదేశం నుండి స్వేచ్ఛగా వెళ్లిపోగలరా? అహేతుకమైన భద్రతా చర్యలు ఉన్నాయా?

BLUE CAMPAIGN
One Voice. One Mission. End Human Trafficking.™